


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 08 మే 2025 పేజీలు : 8

### ప్రభుత్వ పథకాలను

## గడప గడపకు చేర్చాలి

- పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తిస్తాం
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 :** ప్రభుత్వ పథకాలను గడప గడపకు చేర్చాలని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తిస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఏబీ కన్వెన్షన్ హాల్లో నిర్మించిన జిల్లాస్థాయి కాంగ్రెస్ పార్టీ బుధవారం విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జిల్లా పరిశీలకులు అంజన్ కుమార్ కత్తి వెంకటస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం మరియు పార్టీ రాష్ట్రంలో చేపడుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు గ్రామ మండల బ్లాక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపిక కొరకు విధి విధానాల ప్రకటన తదితర అంశాలపై చర్చించారు. అనంతరం విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాల ఫలాలు ప్రతి గడప గడపకు చేరవేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త పైన ఉందని,పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి అండగా ఉంటామని,పార్టీ పదవుల విషయంలో కూడా పార్టీ గెలుపుకోరకు కష్టపడిన వారికి మొదట ప్రాధాన్యత ఉంటుందని,రానున్న లోకల్ బాడీస్ ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించే విధంగా కార్యకర్తలు నాయకులు కష్టపడాలని,ఎక్కడైనా ఏమైనా లోపాలు ఉన్న తమ దృష్టికి, అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల అధ్యక్షతన పార్టీ ముందుకు వెళ్లడం జరుగుతుందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి మనకు అప్పజెప్పినప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ అప్పుల రాష్ట్రాన్ని మరల ఆర్థిక పరంగా గాడిలో పెడుతూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, తనకు 2018 సంవత్సరంలో పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమని తెలిసినప్పుడు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తనకు టికెట్ ఇవ్వకుంటే తనకు కూడా టికెట్ ఇవ్వవద్దని చెప్పి తనకు పార్టీ టికెట్ ఇప్పించడం జరిగిందని,అలాంటి జీవన్ రెడ్డి ని గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైన ఉందని, ఏఐసిసి పిలుపు మేరకు ఎటువంటి ఆదేశాలు మాకు ఇచ్చిన మేము వాటిని నిర్వర్తిస్తామని,కెసిఆర్ 2లో

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

- హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే... మాపై విమర్శలా..?
- దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 7 :** దేశంలో ఏడాది వ్యవధిలోనే 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ లో "నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" నూతన భవనాన్ని ప్రారంభించి.. మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కరిక్యులంలో భాగం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎప్పటి 2లో

### బాధితులకు తక్షణమే

## న్యాయం జరిగేలా కృషి చేయాలి

- విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి




**చురకలు ప్రతినిధి, కోరుట్ల/ మెట్ పల్లి, మే 7 :** ప్రతి ఫిర్యాదు పై వేగం గా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బుధవారం మెట్ పల్లి ,కోరుట్ల పోలీస్ స్టేషన్లను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాల న్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు,ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచు కుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ 2లో

### అత్యాశకు పోయి నకిలీ కరెన్సీ

## మోసగాళ్ల ఉచ్చులో పడవద్దు

- జగిత్యాల డిఎస్పీ రఘుచందర్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 7 :** అమాయక ప్రజలను ఆసరా చేసు కొని డబ్బులు ఎక్కువగా ఇస్తామని అసలునోట్లు కాజేసి నకిలీ బొమ్మ కరెన్సీ తో మోసం చేసే ఘరానా మోసగాళ్ళను నమ్మి మోసపోవద్దని జగిత్యాల డిఎస్ రఘు చందర్ ప్రజలను కోరారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో రామిల్ల విజయ్ సాగర్ అనే వ్యక్తినినమ్మించి7లక్షలు కాజేసి నకిలీ బొమ్మ కరెన్సీఇచ్చిపారిపో యిన ఘరానా మోసగాళ్ళను అరెస్ట్ చేసిన సందర్బంగా వెల్గ టూర్ పోలీస్ స్టేషన్లో మంగళవా రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రఘు చందర్ సంఘటన వివరాలను వెల్లడి స్తూపైవిదంగాపేర్కొన్నారు పథకం ప్రకారం నకిలీ కరెన్సీ ము ఠా విజయ్ సాగర్ ను మొదట ఒక వ్యక్తి కలిసి బ్లాక్ పేపర్ ను అసలు కరెన్సీగా మార్చే రసాయనం తమ వద్ద ఉందనినమ్మించి వారి గ్యాంగ్ సభ్యుల వద్దకు తీసుకెళ్లి అతని ముందు బ్లాక్ పేపర్ను రసాయనంలో ముంచి తీయగా అసలు నోటుగా తయారు చేశారు.అట్టినోటు మార్కెట్ లో చెల్లుబాటు కావడంతో విజయ్ సాగర్ వారిని నమ్మడం తో 7 లక్షలకు 35 లక్షలుఇస్తామని చెప్పడంతో మార్చి 04 న, విజయ్ సాగర్ ముఠా సభ్యుల కు 7 లక్షలు ఇవ్వగా, అతనిని కోటిలింగాల వద్దకు వస్తే 35 లక్షలు ఇస్తామని చెప్పడంతో అక్కడికి వెళ్లగా పెద్దమొత్తంలో బ్యాగు లో ఉన్న బొమ్మ కరెన్సీని అతనికి చూపుతుండగా నాటకీ యంగా అదే ముఠాకు 2లో

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 7 :** కొడిమ్యాల మండలంలో సేర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొడిమ్యాల, కోనాపూర్, సూరంపేట గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు.అనంతరం తూకం వివరాలను ఆన్లైన్‌లో వెనువెంటనే నమోదు చేయాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ జితేందర్ రెడ్డి, కొడిమ్యాల తహసిల్దార్ రమేష్ గౌడ్, డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, ఇన్చార్జి ఏపిఎం అంకం పద్మ, సీసీలు మంగ వీర కుమార్, కొనుగోలు కమిటీ సభ్యుల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 :** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.11,100 నగదు, 6 మొబైల్ ఫోన్ల ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ధర్మపురి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్స్ రమేష్, ఆఫ్రోజ్, కమలాకర్, ఖాసీం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను గడప గడపకు చేర్చాలి



**మొదటి పేజీ తరువాయి...**ప్రభుత్వంలో మన కార్యకర్తలను ఎన్నో ఇబ్బందుల గురి చేయడం జరిగిందని,కొప్పుల ఈశ్వర్ ధర్మపురీ నియోజకవర్గ కార్యకర్తలాందరి పై అక్రమ కేసులు పెట్టీ ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని, అలాంటి పరిస్థితుల నుండి నేడు పార్టీ అధికారంలోకి తెచ్చుకోవడం జరిగిందని, అలాంటప్పుడు కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్న ఎవ్వరు తొందర పడవద్దని కొంత సమయనం పాటించాలని,ప్రతి కార్యకర్త కష్టసుఖాల్లో మేము వారికి అండగా ఉంటామని,త్వరలోనే ఒక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్త కష్టసుఖాలు తెలుసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మీ జిల్లా ఎస్సీ,బీసీ,కిసాన్ సెల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# అత్యాశకు పోయి నకిలీ కరెన్సీ మోసగాళ్ళ ఉచ్చులో పడవద్దు

**మొదటి పేజీ తరువాయి...**చెందిన వారు పోలీసుల మంటూ అక్కడి కి చేరుకోవడంతో పోలీసులను తాము మాట్లాడి మేనేజ్ చేస్తా మని నమ్మించి ముఠా సభ్యులు దూరంగా వెళ్లి అటునుండి ఆటే పరారయ్యారు.తాను మోసపో యానని తెలుసుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్లి జరిగిన సంఘట నను వివరించి పిర్యాదు చేయ గా,కేసు నమోదు చేశారు. మంగ ళవారం వెల్గటూర్ పోలీసులు కరీంనగర్ వెళ్లేరహదారి పైహరిత హొటల్ సమీపంలో వాహన తనిఖీ చేపట్టగా కారులో వెళు తున్న వ్యక్తులను అనుమానించి విచారించగా బ్లాక్ కరెన్సీ ముఠా నిందితుల గుట్టు రట్టయ్యింది.వారిని అదుపులోకి తీసుకొని కారు, 2.4 లక్షల నగదు, 500 నోట్లబొమ్మకరెన్సీ,5 సెల్ ఫోన్లు, 6 నల్లరంగు నమూనా నోట్లు, బైక్, స్వాదినం చేసుకొన్నట్లు డిఎస్పి రఘుచందర్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో పలాజీ శ్రీనివాస్ 35,తుంగూర్, భీర్పూర్ మండలం, అల్తాపు రాజు 30, నర్సింగాపూర్,కడెం మండలం, ఎంబడి మల్లేష్ 36, చెన్నూర్, దస్తురాబాద్ మండలం,వెంబడి రాజశేఖర్ 33,కల్లెడ, కడెం మండలం, కంది నరేష్ 32 తుంగూర్,బీర్పూర్ మండలం, కు చెందిన వారు కాగా,మగ్గిడి కిషన్, బుట్టాపూర్, దస్తురాబాద్ మండలం,బియ్యాల నవీన్ నర్సింగాపూర్, కడెం మండలం, కార్తీక్ జన్నారం కు చెందిన వారు పరారిలో ఉన్నట్లు తెలిపారు. వీరంతా గతంలో కేసుల్లో నిందితులేనని వీరిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సైలు ఉమాసాగర్ శ్రీధర్ రెడ్డి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

### బాధితులకు తక్షణమే

## న్యాయం జరిగేలా కృషి చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగి స్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.తరుచూ రోడ్డు ప్రమా దాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్లుగా,బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు,సిఐ అనిల్ కుమార్,ఎస్ఐలు కిరణ్ కుమార్,శ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.

### ఏడాదిలో 57వేల

## ప్రభుత్వోద్యోగాలిచ్చాం

**మొదటి పేజీ తరువాయి...**

నుంచో పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించామన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ కాలం వెళ్లదీసి... ఇప్పుడు మాపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, నాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మినారాయణ, పీఎస్ఆర్ కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

**-నెలరోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) మే 7 :** మంథని పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నెల రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఆర్యవైశ్యుల కాకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత నెల రోజులగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించడం విశేషం. ఇందులో భాగంగా బుధవారం వాసవి మాత జయంతి సందర్భంగా దేవాలయంలో ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు మంగళ స్నానం, అమ్మవారి అలంకరణ,, అభిషేకాలు, లలితా పారాయణం, వాసవి జీవిత చరిత్ర విశిష్టత, భజనతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మంగళహారతి తీర్థప్రసాద వితరణ అనంతరం భోజన కార్యక్రమాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం మంథని పురవీధుల గుండా వాసవి మాత ఉత్సవ విగ్రహాలతో శోభ యాత్ర లో మహిళా భక్తుల కోలాటాలు వివిధ సంగీత కార్యక్రమాలు భక్తులను అలరించాయి.ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలమాస ప్రభాకర్ తో పాటు నిర్వాహకులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, పట్టణ ఆర్య వైశ్యసంఘ అధ్యక్షులుఎల్లంకివంశీధర్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలమాస ప్రభాకర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి..**

**-బేరువాడలో ప్రధానోపాధ్యాయుడు బీరం జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బడిబాట**

**చురకలు ప్రతినిధి కేసముద్రం, మే 7:**

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరం జనార్దన్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం బేరువాడ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరం జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ, రాగి జావా, రెండు జతల బట్టలు ఇస్తూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రైవేటు పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోతు వాగ్య, కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పనికి ఆహారపథకంలో పాల్గొంటున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరం జనార్దన్ రెడ్డి కోరారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి

**-కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**



**చురకలు విలేకరి, మల్యాల, మే 7 :** పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలైన యుద్ధం విజయవంతం కావాలని, మన సైనికులకు, దేశ ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం కలగకూడదని, ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, పాకిస్తాన్‌కి బుద్ధి చెప్పే విధంగా ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ ముందడుగు వేసిన తీరు గర్వకారణమని మల్యాల మండల బీజేపీ అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్‌షాకు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని, ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని బుధవారం బీజేపీ నాయకులు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మాజీ ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్, కిల్లేటి రమేష్, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, యాగండ్ల లక్ష్మీనారాయణ, కోను శ్రీనివాస్, నులుగొండ సురేష్, పిల్లి రాజశేఖర్, పొన్నం సాయికుమార్, సామ మైపాల్, మల్లేశం యాదవ్, హరీష్, ఆనందం, సంతోష్, గంగాధర్, శ్రీధర్ గౌడ్, హర్షవర్ధన్, గౌతమ్, సాయి, నీలం రవి, పరశురాములు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోహింగ్యాలను వారి స్వదేశాలకు పంపించాలి

**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మే 7 :** మెట్ పల్లి డివిజన్ వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్యాలను గుర్తించి వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించాలని కోరుతూ బుధవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోహింగ్యా ముస్లింలను గుర్తించి పంపించాలని, గత నెలలో పహల్గంలో భారతీయులపై జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్యాలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్లాలని ఆదేశించిందని, అటువంటి వారెవరైనా మెట్ పల్లి డివిజన్లో నివసించి ఉనట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, వెంటనే స్పందించి అటువంటి వారిని స్వదేశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, తోకల సత్యనారాయణ, విహెచ్ పీ నాయకులు మర్రి భాస్కర్, పోహార్ తుకారాం, బిజెపి నాయకులు సుంకే



అశోక్, బొడ్ల నాగేష్, సుంకేటి విజయ్, బొడ్ల ఆనంద్, లోలపూ అనిల్, బొడ్ల నరేష్,సత్యనారాయణ గౌడ్, తొగితి రమేష్, బత్తుల శ్రీనివాస్, కొయ్యల లక్ష్మణ్, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, తప్పెట రజిని, దండికే నరసయ్య, ముక్క నరేష్, పుప్పాల భానుమూర్తి, కటకం వేణు, తునికి వేణుగోపాల్, తల్లోజి భాస్కర్, రాజయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవం

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 7 :** మెట్ పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామాల్లో బుధవారం ఇరుగ్రామల విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆత్మకూర్ – ఆత్మనగర్ ఆద్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభోగంగా జరిపారు.ఉదయం నుంచి భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించగా పురోహితులు నరేందర్ స్వామివారి కళ్యాణం జరుపగా భక్తులు కన్నులారా




చూసి తిలకించగా శ్రీగద్దె నరహరి అన్నపూర్ణ వారు మహా అన్నదానన్ని ప్రసాదించారు.అనంతరం ఆలయ కమిటీ వారు అంతర్జాతీయ బుద్ధ శాంతి మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండవసారి అవార్డుకు ఎంపికైన శ్రీగద్దె నరహరి కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో అధ్యక్షులు మెడిచెల్మెల రవి,ఉపాధ్యక్షులు క్రాంతి,కోశాధికారి బ్రహ్మయ్య,సభ్యులు కాసోజీ ప్రణయ్,రమేష్,బెజ్జరపు శివ,మెడిచెల్మెల గణేష్,రామదాసు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారు

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7:** కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారని జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. నెలలు గడుస్తున్నా వరిధాన్యం కొనుగోలు చేయట్లేదని బుధవారం జగిత్యాల జిల్లా చల్ గల్ మార్కెట్ యార్డు ముందు రైతులతో కలిసి రహదారిపై బైఠాయించి మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా జగిత్యాల నియోజకవర్గం లోని తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌళిక వసతులు కల్పించాలని, రైతులకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు చేపట్టాలని, తప్పతాలు, అదనపు తూకం లేకుండా ధాన్యం




కొనుగోలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి మాత జయంతి



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి,మే 7 :** వాసవి మాత జయంతిని పునస్కరించుకొని మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహానికి పంచామృతా భిషేకం, నవగ్రహ పూజా, కలశ పూజ, యజ్ఞం నిర్వహించారు.మహిళలకు ప్రపంచంలో ఎంపిక చేసి వాసవి మాత విగ్రహాలను అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మైలారపు రాంబాబు, దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్, ఎల్మీ రవి, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, చిటిమీల్లి శ్రీనివాస్, కోట కిరణ్ కుమార్, జొన్న శ్రీనివాస్, పంపోట్టి అమర్నాథ్, ఎలగందుల సంతోష్, నరేంద్రుల రవి పాల్గొన్నారు.

## గాలికుంట నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 7 :** మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామంలో పశువైద్య,సంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ ఆవులు,గేదెలు,దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఈ వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని అన్నారు.పలు అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రమాదేవి,మురళి, ఖాజా ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్, దిలీప్,మోహన్, పాడి రైతులు శేఖర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రం అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 7 :** పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్యాలను భారతదేశం నుంచి పంపించాలంటూ భారతీయ జనతా పార్టీ మండలశాఖ అధ్యక్షులు కొమ్ముల రాజు పాల్ రెడ్డి అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండల పరిధి ప్రాంతాల్లో ఉన్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహింగ్యాలను వెంటనే దేశం నుండి వారి దేశాలకు పంపించాల్సిందిగా తహసీల్దార్ శ్రీనివాస్ కు భాజపా నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ నరేందర్ రెడ్డి, బత్తిని శంకర్ గౌడ్, జంగిటి శ్రీధర్, మారు జనార్ధన్ రెడ్డి, పోలీస్ సంజీవ్, కొట్టాల శ్రీనివాస్, చింతకుంట దేవేందర్, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, పాశం గట్టయ్య, తిప్పెర గోపాల్, చెన్నూరి శేఖర్, బొల్లవేణి శ్రీనివాస్, అలిశెట్టి రమేష్, కాటిపల్లి సురేష్ రెడ్డి, కుంట సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సహస్ర కలశాభిషేకం





**రామ కిష్టయ్య సంగన భట్ల...**

సుప్రసిద్ధ ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నరసింహ నవరాత్రి ఉత్సవాలలో అంతర్భాగంగా బుధ వారం సహస్ర కలశాభిషేక మహోత్స కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఏసి, ఇఓ సంకటాల శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల మార్గ దర్శకత్వంలో, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సిహెచ్ రమణయ్య,అర్చకులు నంబి నర్సింహ మూర్తి, నేరేళ్ళ సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్, సముద్రాల వంశీ, చక్రపాణి కిరణ్, అభిషేక పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, వేద పండితులు తాడూరి బాలకృష్ణ శర్మ, బలరాం శర్మ, కాసర్ల వెంకట రమణ శర్మ,ప్రత్యేక పూజలొనరించారు. సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, సిబ్బంది పర్యవేక్షణలో జరిగాయి. ఉదయాత్పూర్వం మంగళ వాద్యాలతో, వేద మంత్రాలతో, పవిత్ర జలాలను కొని తెచ్చారు.దేవ స్థానంలోని ప్రధానాల యమైన శ్రీయోగానంద లయంలో అప్పటికి సిద్ధం చేసి ఉన్న సహస్ర కలశాలలో పవిత్ర జలాలను పోసి, మూల విరాట్టుకు కలశాభిషేకాన్ని వేదమంత్ర సంప్రదాయ యుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాస్తు, క్షేత్ర పాలక, యోగిని, బ్రహ్మాది మండల నవగ్రహ, సుదర్శన, వరుణాది స్థాపిత దేవతా హెరీమాలు, జయాది హెరీమాలు, శ్రీలక్ష్మీ నరసింహ సహస్ర నామార్చనలు, పురుష సూక్త, శ్రీసూక్త, కల్పోక్షన్యాస, పంచోప నిషత్ యుక్త అభిషేకాలు,రామాయణం భారత, భాగవతాది పురాణ, లక్ష్మీసూక్త సంపుటీకరణ పారాయ బలిదానాలు, పూర్ణాహుతి, ఇత్యాది క్రతువులు సాంప్రదాయ రీతిలో గావించారు. ఈసందర్భంగా యోగనంద, ఉగ్ర లక్ష్మీ నరసింహ లయాలలో అభిషేకాలు నిత్య అర్చనలు, కల్యాణోత్సవం, నవరాత్రి పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎండపల్లి ఫ్యాక్స్ నిర్వాహణ గూర్చి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరిన సంఘం సభ్యుడు

**- నిర్దేశిత సమయంలో సమాచారం అందించకుంటే కోర్టును ఆశ్రయిస్తా**

**- దరఖాస్తుదారుడు ఎలుక రాజు**



**చురకలు విలేకరి ఎండపల్లి మే 07** : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఫ్యాక్స్)లో జనవరి 01, 2018 నుండి మే 07, 2025 వరకు సహకార సంఘం నిర్వాహణ గూర్చి తను కోరిన వివరాలు నకలు పత్రాలతో అందజేయాల్సిందిగా సంఘ సభ్యుడు ఎలుక రాజు సమాచార హక్కు చట్టం-2005 ప్రకారంగా సీఈఓ కు దరఖాస్తు చేశారు.ఈ సందర్భంగా ఎలుక రాజు మాట్లాడుతూ ఎండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ఫ్యాక్స్) లో పనిచేస్తున్న సిబ్బంది జీతభత్యాల తో పాటు వారిని ఏ ప్రాతిపదికన ఉద్యోగంలో చేర్చుకున్నార నే వివరాలు,నేను కోరిన కాలపరిమితి లో సంఘం ఆధ్వర్యంలో ఎన్ని గ్రామా ల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించారు. వాటి ద్వారా వచ్చిన లాభనష్టాల వివరాలు, లాభం వచ్చిన మొత్తాన్ని ఏ విధంగా ఖర్చు చేశారనే వివరాలు అలాగే సహకార సంఘం తరపున ఏదైనా వ్యాపారం నిర్వహించిన అందులోని లాభనష్టాల వివరాలు, సహకార సంఘం ద్వారా ఎంతమంది రైతులకు ఎరువులు పంపిణీ చేశారు, సంఘ పరిధిలో నిల్వ ఉన్న ఎరువుల వివరాల తో పాటు సహకార సంఘం లో ప్రస్తుతానికి నిలువ ఉన్న నిధులు, సంఘం తరపున రైతులకు అందించిన పంట, ఇతరత్రా రుణాల వివరాలను తనకు సమాచారహక్కుచట్టం ప్రకారం గా నిర్దేశిత సమయంలో వివరాలు అందజేయాలని ఎండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ను కోరుతూ దరఖాస్తు సమర్పించినటు ,,నిర్దేశిత సమయంలో స్పందించి తనకు సమాచారం అందించని ఎడల ఉన్నతా ధికారులకు విన్నవించి, అవసర మైతే కోర్టును ఆశ్రయించి సహకార సంఘ బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ రూపొం దించుకు న్నానని ఎలుక రాజు వెల్లడించారు.

# ధర్మపురిలో నరసింహస్వామి నవరాత్రి ఉత్సవాలు

**-పూజల్లో పాల్గొన్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 7** : ధర్మపురి పుణ్యక్షేత్రం లో శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి వారి శ్రీ నృసింహనవ రాత్రోత్సవాలు వైభవంగా జరుగుతు న్నాయి.ఉత్సవాలలో బాగంగా బుధ వారం 5వ రోజు ఉదయం 6.00 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమము నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పురుషసూక్త, శ్రీసూక్త, కల్పోక్త, న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహాస్రనామార్చన, పంచోపనిషత్తులతో మరియు మన్యసూక్తముత్కోరియు రుద్రాభిషేకము పూజలు, పంచోప నిషత్తులతో సహాస్ర కలశాభిషేకము వైభవముగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,ఆలయ అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తలు ఎదులపురం మహేందర్, వెంకటేష్, బొల్లారపు పోచయ్య,గుడ్ల రవీందర్,పవన్ కుమార్, మల్లేష్,నేదునూరిశ్రీధర్,రాపర్తి సాయికిరణ్, ఎస్.గణేష్,ఎస్. తిరుపతి, వి. సౌజన్యనరేందర్, మార్కెట్ కమిటి అధ్యక్షులు చిలుముల లావణ్యలక్ష్మణ్, మాజీ దేవస్థాన అధ్యక్షులు ఎస్. దినేష్ , దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు, సిహెచ్ రమణయ్య, అర్చ కులు నంబి నర్సింహమూర్తి, నేరేళ్ళ సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్, సముద్రాల వంశీ, చక్రపాణి కిరణ్, అభిషేక పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అక్రమ కేసులను వెంటనే ప్రభుత్వం ఎత్తి వేయాలి

**-సీఎం ముఖ్య సలహాదారుకు విజ్ఞప్తి చేసిన మహంకాళి రాజన్న**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల , మే 7 :** గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాములో తెలంగాణ ఆర్టీసి కార్మికులపై, ఉద్యమ కారులపై రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా పెట్టిన కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ముఖ్య సలాహాదారు వేం నరెందర్ రెడ్డికి జగిత్యాల ఉద్యమకారుడు మహంకాళి రాజన్న విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో స్వయంగా ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్టీసి సమస్యల పట్ల కార్మికులు 2019లో చేసిన సమ్మె కాలంలో పోలీసులు అన్యాయంగా అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. జగిత్యాలలో మూడు కేసుల ద్వారా 43 మంది, ఇలా రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో అనేక మంది తప్పుడు కేసులతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలోని ఇలాంటి అన్ని అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి బాధిత కార్మికులను, ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**చురకలు విలేకరి, జగిత్యాల టౌన్, మే 7 :** జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు మే 12న జగిత్యాల జిల్లా ఉపాది కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం. జరుగుతుందని, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి సత్తమ్మ తెలిపారు.కె.ఎల్ గ్రూప్, హైద్రబాద్ సంస్థలో గల పిక్కింగ్, ప్యాకింగ్, సార్టింగ్ ఖాళీల కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది.వీటి కోసం 10వ తరగతి నుండి డిగ్రీ అర్హులు, ఇంగ్లీష్ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇంటర్వ్యూ హాజరు కావాలని ఉపాధి కల్పన అధికారిణి సత్తమ్మ సూచించారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాలు




**చురకలు విలేకరి, ధర్మపురి, మే 7 :** ధర్మపురి సబ్ డివిజన్ పరిధిలోని ధర్మపురి ,నేరెళ్ల,వెల్గటూర్, రాజారంపల్లి లో విద్యుత్ వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులచే భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. జగిత్యాల డిఈ రాజిరెడ్డి,ఏడిఈ టి సింధూర్ శర్మ సమావేశంలో మాట్లాడుతూ భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ కార్మికులకు సూచించారు మరియు వినియోగదారులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉండడం కోసం వారికి తగిన అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది కూడా ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అర్థ ఎలక్ట్రోడ్స్ ను తప్పనిసరిగా వాడాలని, వినియోగదారులకు నాణ్యమైన నిరంతరమైన సరఫరా ఇవ్వాలనీ, ప్రమాద రహిత జిల్లాగా జగిత్యాలను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈలు రవి, రాజశేఖర్, శ్రీనివాస్, సమ్మయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 7 :** కోరుట్ల పట్టణంలో బస్టాండ్ పరిసర ప్రాంతంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకుడు కుంచం శంకర్ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఇతర గ్రామల నుంచి వచ్చిన ప్రయాణికులు తమ యొక్క బైకును బస్టాండ్ పరిధిలో పెట్టుకోవడం వలన బైకులు మాయం అయిపోతుందని, రోజుకు రెండు మూడు బైకులు మాయమవుతున్నాయన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులకు దృష్టి తీసుకెళ్లితే పట్టించుకోలేకపోతున్నారు. వెంటనే బస్టాండ్ పరిధిలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

# కష్టపడి పనిచేయడం వల్ల విజయాలు సాధించవచ్చు

**-మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 7 :** ఇటీవల పదవ తరగతి పరీక్షల ఫలితాలలో రామగిరి మండలం కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినిలు 500పైగా మార్కులు సాధించడం జరిగింది.అందులో భాగంగా ఈరోజు వారిని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మంచి మార్కులు తెచ్చుకున్న వీ రిషిత (547), ఏం ప్రత్యూష (546),ఏం మనశ్విత (525), జె తేజస్విని(505) అభినందనలు తెలుపుతూ,వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అనేది మీరు వీరిని చూస్తే అర్థమవుతుంది, తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని ప్రతిభను కనబరిచి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సాధించడం గర్వకారణం అని ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని రకాల వసతులు కల్పించి మంచి బోధనను అందించడం జరుగుతుందని ప్రజలు అపోహలు వీడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,గ్రామ కార్యదర్శి శ్రీధర్, హెడ్ మాస్టర్ శోభన్ రావు,లయన్స్ క్లబ్ డైరెక్టర్ మేకల మారుతి యాదవ్, పాఠశాల సిబ్బంది సత్యనారాయణ, శ్రీనివాస్, మైలగని రాజు మరియు పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**-వడదెబ్బ ప్రాణం తీస్తుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలి - మేకల మారుతి యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 7 :** రామగిరి మండలం సెంటనరీ కాలనీ బుధవారం అంగడి బజార్ లో విజయవంతంగా మూడవ వారం చిరువర్తకులకు మరియు ప్రజలకు శ్రీ సత్యసాయి సేవా సమితి 8ఇంక్లైన్ లైన్ కాలనీ వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎస్ ఎం ఎస్ ప్లాంట్ ఆఫీసర్ నూక రమేష్ ఆధ్వర్యంలో ప్రస్తుత ఉన్న ఎండ తీవ్రతల వల్ల వర్తకులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తమ వంతుగా సహాయ పడాలనే ఉద్దేశంతో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ,లయన్స్ క్లబ్ డైరెక్టర్ మేకల మారుతి యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎండా కాలంలో వేడివల్ల చాలామందిలో మైకం, భయం, వికారం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి వెళ్లకూడదు. ముఖ్యంగా పగటిపూట 12 గంటల నుంచి 3 గంటల వరకు ఇల్లు లేదా కార్యాలయంలో ఉంటే మంచిది. ఎందుకంటే ఈ సమయంలో సూర్య కిరణాల వేడి ఎక్కువగా ఉంటుంది. అలసిపోయి కిందపడిపోవడం, చంచలంగా అనిపించడం, మతిస్థిమితం కోల్పోవడం , ఒక్కోసారి ప్రాణాల సైతం కోల్పోవడానికి కారణం అవుతుంటాయి కాబట్టి చాలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఒకవేళ తప్పని పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లవలసి వస్తే కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోనీ వడదెబ్బ నుంచి మిమ్మల్ని మీరు పూర్తిగా సురక్షితంగా కాపాడుకోవచ్చు.శరీరం ఎక్కువగా అలసిపోకుండా చూసుకోండి.ఇంటి నుంచి బయలుదేరే ముందు ఒక గ్లాసు నిమ్మరసం, చల్లని పాలు, మజ్జిగ తాగాలని సత్యసాయి సేవ సమితి వారు చేస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం చాలా అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు భాస్కర్,సమ్మయ్య,స్వరూప, రాజ్యలక్ష్మి మరియు షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలను రక్షించుకోండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 7 :** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం రోజున గోదావరిఖనిలో వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ చేతుల మీదుగా వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ చేశారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని రామగుండం ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో ఎస్ బి ఐ, ప్రైవేట్ పాఠశాలల సంఘం సౌజన్యంతో హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల ద్వారా వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని వాటి నివారణకు హెల్మెట్ల వినియోగం తప్పనిసరి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఎస్బిఐ అధికారులు, పాఠశాలల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిటిఓను కలిసిన డిపో మేనేజర్



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 7 :** జగిత్యాల జిల్లా రవాణాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బద్రు నాయక్ ను బుధవారం జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కె. కల్పన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు భద్రాచలం సీతారామచంద్రస్వామి తలంబ్రాలు, ఆర్టీసీ క్యూ ఆర్ కోడ్ కీ చైన్ అందించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



**చురకలు విలేఖరి వీణవంక మే 07 :** బిజెపి పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్‌గౌడ్ ఆద్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.వారు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థాని జాతీయులను బహిష్కరించి నందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22 నా కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బడిగున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాం ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా కలిగించింది. ఐ ఎస్ ఐ పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ,అక్కడ సైన్యం ఆదేశాలు మేరికే ఈ క్రూరమైన దాడికి ప్రణాళిక బద్ధంగా జరిగిందని సమాచారం. ఈ హేమమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుంది అంతేకాదు ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయి తెలియజేశారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని మీకు అభ్యర్థిస్తున్నాం. ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలు ఆలస్యం చేయకుండా జాబితా చేయాలని అవసరమైన విధంగా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇది చాలా సున్నితమైన అంశం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలుతీసుకోవాలని ఇది ప్రజలు నమ్మకాన్ని పెంచుతుంది.భద్రత సమస్యలను ముందే గుర్తించే సమర్థంగా పరిష్కరించడంలో సహాయపడుతుందన్నారు. కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి నరసింహ రాజు మాజీ మండలాధ్యక్షుడుఆదిరెడ్డి, ముత్యాల రవీందర్ దాసరి భాస్కర్, ఉడుత కుమార్, శ్రీనివాస్ రెడ్డి, దేవాలరెడ్డి, అశోక్, సిలివేరు రాజు, పోతుల సురేష్, కొండల్ రెడ్డి,, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంజూరైన... ప్రారంభానికి నోచుకోని జీపీలు

**-8 జిపి భవనాలకు 2 భవనాలే పూర్తి**

**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 7 :** అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా మల్లాపూర్ మండలంలో గ్రామస్థాయి పాలన వ్యవస్థ తయారవుతోంది. మండలంలో ప్రభుత్వం 8 గ్రామపంచాయతీలకు పక్క భవనాలు మంజూరు చేసినప్పటికి కేవలం రెండు భవనాలే పూర్తి అయ్యి నెలలు గడుస్తునప్పటికి ప్రారంభానికి నోచుకోవడం లేదు. జీపీల నిర్వహణ కొన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో తాత్కాలిక భవనాల్లో నిర్వహిస్తుండగా సంబంధిత అధికారులు రికార్డులను భద్ర పర్చడం నానా తంటాలు పడుతున్నారు. గుడ్డిలో మెల్ల అన్నట్లుగా గ్రామపంచాయతీ పనులు జరుగుతున్నా సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం, సర్పంచ్ ఎన్నికలు జరుగకపోవడంతో



గ్రామాల్లోని పాలన వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రాఘవపేట, చిట్టాపూర్, కొత్త దామరాజ్ పల్లి, పాత ధామ్ రాజ్ పల్లి హుస్సేన్ నగర్, సంగెం, శ్రీరాంపూర్ గ్రామాల్లోని గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణ దశలోనే ఉండగా గోర్రెపల్లి, సిరిపుర్ గ్రామపంచాయతీ భవనాలు పూర్తి అయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ఒక్కో గ్రామపంచాయతీకి రూ.20లక్షలు మంజూరైనట్లు పై అధికారుల ఆదేశాల మేరకు పక్కా భవనాలను ప్రారంభిస్తామని పిఆర్ ఏఈ అభినవ్ వివరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామ పంచాయతీ భవనాలు ప్రజలకు అందుబాటులో తేవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశీయులను దేశం నుండి పంపించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 7** : దేశ భద్రత రీత్యా కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహింగ్యులు, దేశంలో అక్రమంగా నివసిస్తున్న అటువంటివారిని వెంటనే దేశ భద్రత రీత్యా వారిని వారి దేశాలకు పంపించవలసిందిగా దేశంలో ఉన్న రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం ధర్మపురి, పట్టణంలోని మండలం లో ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ వ్యక్తులను గుర్తించి వారిని తరిమి వేయాలని కోరుతూ బీజేపీ,పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి లు మాట్లాడుతూ దేశ భద్రత రీత్యా దేశానికి ఆపద వచ్చే సమయంలో ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు దేశం కోసం ధర్మం కోసం పాటుపడాలని ఇది మన అందరి బాధ్యత అని గుర్తు చేసారు. ధర్మపురి పట్టణంలో ఎవరికైనా అనుమాన స్థితిలో ఎవరైనా కనిపించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కాని మున్సిపల్ కమిషనర్ కాని,తహసీల్దార్ లకు సమాచారం ఇచ్చి బాధ్యత నిర్వర్తించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బండారి లక్ష్మణ్, బెజ్జారపు లవన్, ముత్యపు రమేష్, పల్లెర్ల సురేందర్, స్తంభంకాడి శ్యామ్, తిరుమందా సత్యనారాయణ, మండలోజి సూరజ్, సుంకు మధుసూదన్, కాశెట్టి హరీష్, వెలగందుల ప్రణీత్, రాగూర్ రాకేష్, కలకోట రాజు, బొల్లారం ఈశ్వర్,సీనియర్ నాయకులు గడ్డం శంకర్, కోడిగంటి కిరణ్, కామెర ప్రభాకర్, పుప్పాల శ్రీనివాస్, ఒగేటి అంజన్న, ఉయ్యాల వెంకటేష్ ,కోల గంగాధర్ ,మైదాము రాజకుమార్ ,జెల్లా వినోద్, ఉయ్యాల శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాసాభాస డీసీసీ సమావేశం

**-జువ్వాడి-కల్వకుంట్ల వర్గీయుల మధ్య తోపులాట**
**-సముదాయించిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7** : జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బుధవారం డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ సమక్షంలోనే మరో జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధ్య గొడవ చోటు చేసుకుంది. ఉమ్మడి కరీంనగర్ లోని మూడో జిల్లాలోనూ కాంగ్రెస్ పార్టీ వర్గపోరు రచ్చకెక్కింది.డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. సమావేశం జరుగుతుండగా కోరుట్ల నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.గో బ్యాక్ బీఆర్ఎస్ కోవర్ట్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇవ్వడంతో సమావేశం రసాభాసాగా మారింది.దీంతో సమావేశంలో ఒక్క సారిగా ఆందోళన లను నెలకొన్నాయి. సభ వేదికపైకి కోరుట్ల, మెట్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్లను కూడా ఆహ్వానించారు. ఈ వేదికపైకి మెట్ పల్లి ఏఎంసీ ఛైర్మన్ గోవర్దన్ రావడంతో జువ్వాడి నర్సింగ రావు వర్గీయులు ఒక్కసారిగా లేచి అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో మెట్ పల్లి ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకుడు కల్వకుంట్ల సుజిత్ రావు వర్గీయులు కూడా జువ్వాడి నర్సింగరావు తోపులాట కు దిగారు. ఇరువర్గాలు తోపులాడు కోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారబోతుండని గమనించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారిని సముదాయించా చారు.జువ్వాడి, కల్వకుంట్ల వర్గీయులకు చివరకు దండం పెట్టి మరీ గొడవ ఆపాలని అభ్యర్థించారు అడ్లూరి.దీంతో సమావేశం కొద్ది సేపు నిలిపివేయాల్సిన పరిస్థితి ఎదురైంది.

# పాకిస్తాన్‌కు దిమ్మ తిరిగే గుణపాఠం : ముజాహిద్ హుస్సేన్



**చురకలు విలేఖరి,హుజూరాబాద్, మే, 07** : ఉగ్రవాదుల నివసిస్తున్న ప్రాంతాలపై ఆపరేషన్ సింధూర్ భారత సైనికులు ఉగ్రవాదులను చంపేసినందుకు భారత సైనికులకు హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశం తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడు సంపూర్ణంగా మద్దతు పలుకుతాం ఆపరేషన్ సింధూరతో ఉగ్రవాదులను వంద మందిని అంతం చేసిన భారత సైనికులకు ప్రతి భారతీయుడు సులూట్ చేస్తున్నాం భారతదేశ సైనికులు పాకిస్థాన్లో చొరబడి అక్కడ నివసిస్తున్న ఉగ్రవాదుల శిబిరాలను మీద బాంబుల వర్షం కురిపించి వారందరినీ అక్కడే సమాధి చేయటం ఎంతో సంతోషం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ప్రతిసారి ఉగ్రవాదులు భారతదేశంలో ఏదో ఒక ప్రాంతంలో చొచ్చుకొని వచ్చి భారతీయులను ప్రతిసారి ఏదో ఒక రకంగా చంపడంతో ఈసారి భారతదేశ ప్రధానమంత్రి మోడీ భారతదేశ హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింధూర పేరుతో ఉగ్రవాదులను చంపి పగ సాధించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు ఆపరేషన్ సింధూరితో సైన్యం చరిత్ర సృష్టించింది మన సైన్యం సత్తా చాటింది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు ప్రతిసారి భారతదేశంలో చొచ్చుకొని వచ్చి పాకిస్థాన్ ఉగ్రవాదులు అమాయకులను చంపి సంతోషం పడినవారికి తగిన భారత సైన్యం వందమంది ఉగ్రవాదులను తొమ్మిది ఉగ్రవాదుల శిబిరాలు సమాధి చేసింది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు పాకిస్తాన్లో కు దిమ్మ తిరిగే మైండ్ బ్లాక్ అయినట్లు భారత సైనికులు తగిన గుణపాఠం చెప్పారని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# పర బ్రహ్మానందగిరి స్వామికి సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 7** : పర బ్రహ్మానంద స్వామి వారిని కమాన్ పూర్ హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో చిరు సత్కారం బుధవారం చేశారు.కమాన్ పూర్ మండలం రాజాపూర్ పరిధిలో గల భక్త ఆంజనేయ స్వామి ఆలయానికి పూజ్యశ్రీ పరబ్రహ్మానంద గిరి స్వామి వారు విచ్చేశారు. వారికి హనుమాన్ సేవా సమితి తరపున సన్మానం చేసి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో జంగేపల్లి అజయ్, మచ్చ గిరి రాము, కిషన్ రెడ్డి నల్లవెల్లి శంకర్, ఉప్పరి చంద్రమౌళి, మెకానిక్ సత్యం, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# క్యాంటీన్‌ను సందర్శించి భోజనం చేసిన డిఆర్‌డిఓ కాళిందిని



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 7** : పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్లో గల మహిళా శక్తి క్యాంటీన్ బుధవారం డి ఆర్ డి ఓ కాళిందిని సందర్శించారు. సమీకృత కలెక్టరేట్ లో మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన ఈశ్వరా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను డి ఆర్ డి ఓ కాళిందిని సందర్శించి క్యాంటీన్ లో భోజనం చెయ్యడం జరిగింది. క్యాంటీన్ భోజనం రుచికరంగా ఉన్నది అని కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు మరియు కలెక్టరేట్ సిబ్బందికి అందుబాటు ధరలలో రుచికరమైన భోజనం అందించాలి అని క్యాంటీన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి అని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించడం జరిగింది. కమాన్ పూర్ ఏపీఎం లావణ్య ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, మే 7** : ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ స్కూల్ 2005-06 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్య బుద్దులు నేర్పిన ఉపాధ్యాయుల ను సన్మానించారు. తోటి స్నేహితురాలైన జమున వాళ్ళ భర్త చనిపోవడంతో 21000 రూపాయలను అందించారు. చదుకున్న స్కూల్ కు ఒక బీరువాను అందించారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**-అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**
**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చురకలు విలేకరి, మల్యాల, మే 7** : చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని,ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికా వద్దని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మల్యాల మండలం ముత్యంపేట ధాన్యం కొనుగోలు కేంద్రంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు.జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని, ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులెవ్వరు ఆందోళనకు గురికావద్దు. తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేసి, ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత శాఖ అధికారులు, లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు

**-సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తాం**
**-గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కమిటీలు**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) మే 07 :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు. జాతీయ, రాష్ట్ర పార్టీ నియమావళి మేరకు గ్రామ, మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకంపై పరిశీలకులు వివరించారు. జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని డీసీసీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ తెలిపారు. ఈసందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని, తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్ట్రానికి ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి,గండు సంజీవ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దాన్నాయక్ దామోదర్ రావు, ఆరె సంతోష్ కమాన్ పూర్ మండల పార్టీ అధ్యక్షులు, వైనాల రాజు, ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,భూషణవేనా సురేష్ గౌడ్, కదర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చీలిక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజావేనా సదయ్య, బొజ్జ శ్రీనివాస్, వివిధ అనుబంధ సంఘాల అద్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

# వడదెబ్బ అవగాహన అధికారులు అవగాహన కల్పించాలి

**-జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్నకుమారి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి )మే 7 :** వేసవిలో ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తాకే ప్రమాదాలు ఉన్నాయని దానిపై ప్రతి అధికారి వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారి ని డాక్టర్ అన్న ప్రసన్నకుమారి అన్నారు. వైద్యాధికారులకు మరియు ఫార్మసీ ఆఫీసర్లకు జిల్లా అధికారుల కార్యాలయ సముదాయము, పెద్దపల్లి లోని మిని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఇ - ఔషధీ వెబ్సైట్ లో ఇండెంట్ మరియు స్టాక్ ఎంట్రీ , ఖర్చు వివరాలు ఫార్మసీ ఆఫీసరు లు నమోదు చేయాలి అని అన్నారు. వైద్య అధికారులు వడ దెబ్బ జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు. ఓ.ఆర్. ఎస్. డిపో ల ను ఏర్పాటు చేయాలి అని అన్నారు. ప్రతి మరణం ను దానికి గల కారణాలను నమోదు చేయాలి అని అన్నారు. రాబోయే కాలంలో కీటక జనిత వ్యాధులు మరియు సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలను తీసుకోవాలి అని అన్నారు. హై రిస్క్ ఏరియా లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి అని అన్నారు. అధిక శరీర ఉష్ణోగ్రత మరియు ఏదైనా అపస్మారక, గందరగోళం లేదా చెమటలు పట్టక పోవడం ఎవరి లోనైన కనిపిస్తే 108 కి కాల్ చేయాలి అని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఎన్. సి. డి. స్పెషల్ డ్రైవ్ ను ఈ నెల ఆఖరు వరకు పూర్తి చేయాలి అని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రి లలో ప్రసవాలను తగ్గించాలి,అందుకు గల కారణాలను పరిశీలించాలి, పరిష్కరించి , ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 3 నెలల లోపు గర్భవతులకు గర్భం వద్దు అనుకునే వారికి, వివాహితులకు, అవివాహితులకు ఉచితంగా అబార్షన్ కేర్ సేవ కలదు, అవసరమైన వారు వినియోగించు కోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజ మౌళి, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్, డాక్టర్ శ్రీ రాములు, డాక్టర్ కె. వి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, వైద్య అధికారులు మరియు ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

# పరామర్శించిన ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా )ప్రతినిధి మే 7 :** సీనియర్ జర్నలిస్టు ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ పితృ మూర్తి రాజమల్లు దశదిన కర్మలకు ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చినరాత్ పల్లి గ్రామంలో హాజరై బందెల రాజమల్లు చిత్ర పటానికి పూలువేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బందెల రాజశేఖర్ కుటుంబంలో గడచిన నాలుగు నెలల మాసంలో రాజశేఖర్ యాక్సిడెంట్లో అతడి కాలు విరగడంతో అదే విధంగా కొన్ని నెలల వ్యాధిలోని రాజశేఖర్ తండ్రి మరణం ఎంతో దురదృష్టకరమని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులు రాష్ట్ర వ్యవస్థాపక నాయకులు వ్యవస్థాపక నాయకులు మల్లేష్ పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో సమాజానికి మేల్కొల్పే విధంగా ఉండాలి వారి తండ్రి ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాధ్, గూడూరు లవన్ కుమార్, చందనగిరి శివ తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను చేసిన
# వైద్య బృందానికి అభినందనలు



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) మే 07 :** క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుల్తానాబాద్కు చెందిన నిట్టూరి మానస అనే మహిళకు గతంలో రెండు సీజేరియన్ ఆపరేషన్ లు జరిగాయని, గర్భ సంచి లో పెద్ద గడ్డలతో మహిళ తీవ్రమైనా కడుపు నొప్పి తో బాధ పడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిందని, మహిళకు అవసరమైన పరీక్షలు చేసి, మే 7న గైనకాలాజిస్ట్ డా. స్రవంతి, జనరల్ సర్జన్ , డా. సాయి ప్రసాద్, లాప్రోస్కోప్ సర్జన్ డా. అమర సింహ రెడ్డి, సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్,డా. రామం, డా. స్వాతి, డా. సౌరయ్య కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ హిస్టక్టమ్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించు కోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఉత్తమ విద్యార్థులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 7 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని కమాన్ పూర్ మండలంలో మెదటి ర్యాంక్ అలాగే జిల్లాలోనే సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థి వైద్య శ్రీ వరుణ్ తండ్రి శేఖర్ కి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెబెల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా ప్రెసిడెంట్ జెమినీ గౌడ్ మరియు గడ్డం రాజ మహేందర్ మారుతీ. మహేష్. బొల్లంపల్లి మారుతి. చొప్పరి సంతోష్. చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని కమాన్ పూర్. మెదటి ర్యాంక్ సాధించిన విద్యార్థిని రాధారపు శ్రీ వర్ష తండ్రి సదయ్య కి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెబెల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు కాడిపల్లిసుమన్ చిగురు రవి బోనాల పవన్ మాదాసు విజయ్ గడ్డం రాజ మహేందర్ మారుతీ. మహేష్. మారుతి. చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.